# బ్రాండిక్స్ మహిళా కార్మికులపై
# లాఠీఛార్జికి నిరసన




బందరులో ధర్నా

**మచిలీపట్నం, 3-5-16 :**

బ్రాండిక్స్ పరిశ్రమ కార్మికులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా స్థానిక జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ఏఐఎఫ్‌టియు(న్యూ) ఆధ్వర్యంలో ధర్నా జరిపి కృష్ణాజిల్లా కలెక్టర్‌కు మెమోరాండం అందజేశారు.

విశాఖజిల్లా అచ్యుతాపురం బ్రాండిక్స్ పరిశ్రమలోని కార్మికులు ఏప్రిల్ 15 నుండి కనీస వేతనాన్ని రు.10,000/- గా పెంపు చేయాలని కోరుతూ ఆందోళన చేస్తున్నారు.

ముఖ్యమంత్రిగారు ఏప్రిల్ 30నాడు "హక్కులు సాధించుకున్ననాడే కార్మికులకు నిజమైన మేడే" అని ప్రసంగించారు. అదేరోజు ఆందోళన చేస్తున్న బ్రాండిక్స్ కంపెనీ కార్మికులను అరెస్ట్‌చేయించారు. వారిపై లాఠీఛార్జి చేశారు. విదేశీ బహుళజాతి కంపెనీలకు అనుకూలంగా కార్మికులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ చట్టాల్ని సవరించటం చేస్తూ రెండోప్రక్క కార్మిక శ్రేయస్సుకోసమే ప్రభుత్వం వున్నట్లు మోసగిస్తున్నారు.

ఈ పరిస్థితుల్లో బ్రాండిక్స్ కంపెనీ కార్మికుల ఆందోళనకు అండగా నిలవాల్సిందిగా అన్నిరంగాల కార్మికులకు ఈ ధర్నాలో పాల్గొన్న వక్తలు పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌టియు(న్యూ) నాయకులు బెల్లంకొండ రవి, ముచ్చు సుధాకర్, గొడ్డేటి మల్లేశ్, కె.వెంకట్రావ్, మహిళా సంఘం నాయకులు పామర్తి అంజమ్మ పాల్గొని నాయకత్వం వహించి ధర్నాలో ప్రసంగించారు.

**విజయవాడ, 4-5-16 :**

బ్రాండిక్స్ మహిళా కార్మికులపై పోలీసులు విరుచుకుపడి ఘోరంగా లాఠీఛార్జీ చేయడాన్ని 300 మంది మహిళా కార్మికులను అరెస్టుచేసి, వారిపై అక్రమ కేసులు బనాయించటాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఏఐఎఫ్‌టియు-న్యూ ఆధ్వర్యంలో 4-5-16న విజయవాడ సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. నిత్యజీవితావసర వస్తువుల అనూహ్య ధరల పెరుగుదల నేపథ్యంలో కనీసవేతనం పదివేలు అడగటాన్నే తీవ్ర నేరంగా పరిగణించటాన్ని నేతలు ఖండించారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఏసు, ఏఐఎఫ్‌టియు-న్యూ నాయకులు వి.లక్ష్మణరావు, కె.సహదేవుడు, కె.దుర్గారావు, తదితరులు వున్నారు.

ooooo